క్లుప్తంగా

అక్రమ బదిలీలు వెంటనే ఆపాలి

తపస్ రాష్ట్ర కార్యదర్శి భాస్కర్

వెల్దుర్తి(తూప్రాన్): పోరాటాల ద్వారా సాధించుకున్న కౌన్సిలింగ్ విధానానికి పాతరేసి పారదర్శకత లేకుండా సీఎం కార్యాలయం నుంచి ఇచ్చిన బదిలీలు వెంటనే రద్దు చేయాలని తపస్ రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ విధానం ద్వారా సీనియర్ ఉపాధ్యాయులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. జీఓ 317 ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు కొంత మేరకైనా ఊరట కలిగించే విధంగా జీరో సర్వీస్‌తో బదిలీలకు అవకాశం కల్పించాలన్నారు. జీరో సర్వీస్ ఇచ్చి, అందరిలాగానే ఓల్డ్ స్టేషన్ పాయింట్స్ ఇవ్వడం ద్వారా 317 జీఓ ద్వారా బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఎంతో కొంత సానుకూలత ఉండే అవకాశం ఉంటుందన్నారు. ఉపాధ్యాయ సంఘాల మాట పెడచెవిన పెట్టి ఇష్టానురీతిన జరుపుతున్న బదిలీల కౌన్సిలింగ్‌ను వెంటనే రద్దుచేయాలని లేనిపక్షంలో తపస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

వీఓఏల సమస్యలను పరిష్కరించాలి



వినతిపత్రం అందిస్తున్న వీఓఏలు

కౌడిపల్లి(నర్సాపూర్): ఐకేపీ వీఓఏల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి వీఓఏలు వినతిపత్రం అందచేశారు. సోమవారం ఎమ్మెల్యే కౌడిపల్లికి వచ్చిన సందర్భంగా వినతిపత్రం ఇచ్చారు. మండల వీఓఏల సంఘం గౌరవ అధ్యక్షుడు ఏసు, అధ్యక్షుడు సామేల్, ఉపాధ్యక్షురాలు శశిరేఖ, కార్యదర్శి రాజశేఖర్, సభ్యులు స్వప్న, మాధవి, స్వాతి, ప్రియాంక, లావణ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధికి పాటుపడాలి



నియామకపత్రం అందిస్తున్న నాయకులు

నర్సాపూర్: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని టీపీసీసీ డెలిగేట్ ఆంజనేయులుగౌడ్ చెప్పారు. సోమవారం మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా నర్సాపూర్‌కు చెందిన అజ్మత్‌ను జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు మఖ్బర్‌తో కలిసి నియామకం పత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రిజ్వాన్, నర్సింగ్‌రావు, సురేశ్, హకీమ్, శ్రీశైలంయాదవ్, రషీద్, రవిగౌడ్ పాల్గొన్నారు.

పౌరహక్కులతో ప్రజలకు మేలు



మాట్లాడుతున్న ఆర్ఐ నాగరాజు

చిలప్‌చెడ్(నర్సాపూర్): పౌరహక్కులు తెలుసుకోవడంతో ప్రజాసమస్యలు దూరం అవడంతో పాటు, గ్రామస్తుల ఐక్యతతో గ్రామ అభివృద్ధి సాధ్యమని ఆర్ఐ నాగరాజు అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రతీనెల చివరి తారీకున పౌరహక్కుల సమావేశాలు నిర్వహించాలని, అందులో భాగంగా సోమవారం మండలంలోని జగ్గంపేట గ్రామంలో పౌరహక్కుల సదస్సు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మాంతప్ప, కార్యదర్శి యాదగిరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

మానసికంగా హింసిస్తున్నారు

కలెక్టరేట్ ఎదుట వీఓఏల ధర్నా

మెదక్ కలెక్టరేట్: మొక్కుబడి వేతనంతో గ్రామాల్లో ఎన్నో సేవలందిస్తున్నాం. మహిళలని కనీస మర్యాద లేకుండా అధికారులు తమ నోటికొచ్చినట్లు మాట్లాడి మానసికంగా హింస్తున్నారని సెర్ప్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి సాయాగౌడ్, రామలక్ష్మి పేర్కొన్నారు. కాత్రియాల గ్రామ సంఘం వీఓఏ కమ్మరి శ్యామలపై అనుచిత వ్యాఖ్యలు చేసి అసభ్యకరంగా మాట్లాడిన డీపీఎం ప్రకాశ్‌పై చర్యలు తీసుకోవాలంటూ సోమవారం జిల్లాలోని వీఓఏలు సెర్ప్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.కార్యక్రమంలో జిల్లాలోని ఆయా గ్రామాలకు చెందిన వీఓఏలు పెద్ద ఎత్తున తరలివచ్చి ధర్నాలో పాల్గొన్నారు.

బ్లాక్‌ల వారీగా కన్వీనర్ల నియామకం

డీసీసీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి

మెదక్ జోన్: ఏఐసీసీ, పీసీసీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జోడో కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయడానికి మెదక్ నియోజకవర్గంలో ఒక్కో బ్లాక్‌కు ఇద్దరేసి కన్వీనర్లను నియమించినట్లు డీసీసీ అధ్యక్షుడు కంఠా రెడ్డి తిరుపతి రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రామాయంపేట బ్లాక్‌కు సంబంధించి కోల్కనూరి శ్రీమాన్ రెడ్డి, పంజా మహేందర్, మెదక్ బ్లాక్‌కు మామిళ్ల ఆంజనేయులు, పబ్బతి ప్రభాకర్ రెడ్డి లను నియమించినట్లు తెలిపారు.

కేజ్‌వీల్స్‌తో బీటీరోడ్లకు నష్టం

- సీఎంతో మాట్లాడి చట్టం చేసేలా చూస్తా
- పనులు త్వరగా పూర్తి చేయండి బిల్లులు వస్తాయి
- కౌడిపల్లి మండల సమావేశంలో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



మాట్లాడుతున్న నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): బీటీరోడ్డుపై కేజ్‌వీల్ ట్రాక్టర్లు నడవడంతో రోడ్డు దెబ్బతిని త్వరగా పాడవుతున్నాయని, అసెంబ్లీ సమావేశంలో సీఎం కేసీఆర్‌తో మాట్లాడి చట్టం చేసేలా కృషి చేస్తానని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. సోమవారం కౌడిపల్లి మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ రాజునాయక్ అధ్యక్షతన నిర్వహించగా, ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చుచేసి, రోడ్డు వేయిస్తుండగా కేజ్‌వీల్ ట్రాక్టర్లతో నష్టం జరుగుతుందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎంతో మాట్లాడి చట్టం చేసేలా చూస్తానని తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి తండాకు సీసీరోడ్డు వేయించామన్నారు. బీటీరోడ్లకు సైతం నిధులు మంజూరు అయ్యాయన్నారు. రోడ్డును కాపాడుకోవాల్సిన బాధ్యత మనదేనన్నారు. మండలంలో ఉపాధిహామీ పథకంలో సీసీ రోడ్లకు రూ 3.15కోట్లు మంజూరయ్యాయని, మార్చి 18లోపు పూర్తి చేయాలన్నారు. 8 గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి సైతం నిధులు మంజూరు అయ్యాయని, పనులు పూర్తికాగానే బిల్లులు మంజూరు అవుతాయని చెప్పారు. కంటి వెలుగు వైద్యశిబిరాలను విజయవంతం చేసేలా ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని స్పష్టం చేశారు.

ఉపాధి బిల్లులు ఎప్పుడిస్తారు?

ఉపాధిహామీ పథకంలో హరితహారం మొక్కలకు నీళ్లు పెట్టడంతో పాటు, ఎర్రమట్టి వేయడం తదితర పనులు చేసి రెండేళ్లు అవుతున్నా.. బిల్లులు మాత్రం ఇంకా రాలేదని, ఇంకెప్పుడు ఇస్తారని నాగ్సాన్‌పల్లి, ముట్రాజ్‌పల్లి, కంచన్‌పల్లి సర్పంచ్‌లు ఎల్లం, సంజీవ్, రజినీసుధాకర్ ఏపీఓ పుణ్యదాస్‌ను ప్రశ్నించారు. సమస్య త్వరగా తీర్చాలని ఎమ్మెల్యే ఏపీఓను ఆదేశించారు. కాగా ఇప్పటివరకు బిల్లుల విషయం తనకు తెలియదని సమస్య తీరుస్తాని ఏపీఓ తెలిపారు. ఎంపీటీసీ స్వప్న మాట్లాడుతూ.. తిమ్మాపూర్ గ్రామానికి బస్ సౌకర్యం కల్పించాలన్నారు. కంచన్‌పల్లి బస్ సమయాన్ని మార్చాలని సర్పంచ్ కోరారు. డీఎంతో మాట్లాడి సమస్య తీరుస్తామని ఆర్టీసీ ప్రతినిధి తెలిపారు. గ్రామాల్లో క్రీడాప్రాంగణాలు త్వరగా పూర్తిచేయాలని ఎంపీడీఓ శ్రీనివాస్ సర్పంచ్‌లకు సూచించారు. ఐకేపీ ఏపీఎం సంగమేశ్వర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో మహిళలు రుణాలు తీసుకోవడం లేదని, అవరసం ఉన్న వారికి రుణాలు ఇస్తామని తెలిపారు. దీంతో పాటు ఏఓ స్వప్న, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి, డాక్టర్ శ్రీకాంత్, తహసీల్దార్ కమలాద్రి, పశువైద్యాధికారి రాజు, పీఆర్ ఏఈ ప్రభాకర్, ఆర్‌డబ్ల్యూఎస్ డిప్యూటీఈఈ కిషన్ తదితరు వారి శాఖల వివరాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కవితఅమర్‌సింగ్, జెడ్పీకోఆప్షన్ సభ్యుడు మన్సూర్, మండల కోఆప్షన్ సభ్యుడు హైమద్, మండల రైతబంధు సమితి అధ్యక్షుడు రామాగౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన తిరుమలస్వామి బ్రహ్మోత్సవాలు



తిరుమలస్వామికి చక్రస్నానం చేయిస్తున్న భక్తులు

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని చల్మేడ గ్రామ శివారులో స్వయంభువుగా వెలిసిన శ్రీ తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం మహా పూర్ణాహుతి, భూత బలి, చక్రస్నానంతో ముగిశాయి. ఈ మేరకు ఉదయం నుంచి ఆలయ అర్చకులు వాసుదేవ చారి, హర్ష ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో హూండీని లెక్కించారు. ఇందులో ఆలయ ఆదాయం దసరా, బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆదాయం రూ. 1,15,360లు వచ్చిన్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మహేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓ మోహన్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మహేందర్, ఆలయ కమిటీ సభ్యులు బీ. తిర్మల్, తిరుమలయ్య, ఎంపీటీసీలు బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా శోభాయాత్ర



అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో నిర్మించిన బగలాముఖి అమ్మవారి విగ్రహ పతిష్ఠ సందర్భంగా సోమవారం సాయంత్రం కనుల పండువగా శోభాయాత్ర నిర్వహించారు. అమ్మవారి విగ్రహం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆలగడ్డలో ప్రత్యేక శిల్పితో తయారు చేయించగా, సోమవారం గ్రామానికి చేరుకుంది. ప్రత్యేక పూజలనంతరం గ్రామ శివారులో నుంచి ఆలయం వరకు మేళ తాళాలతో శోభాయాత్ర నిర్వహించారు. వచ్చే నెల 8 నుంచి 10 వరకు అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ జరుగుతుందని బగలాముఖి ఉపాసకుడు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ చెప్పారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది శివకుమార్‌గౌడ్, జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, విగ్రహ దాత రామాదేవి తిరుపతిరెడ్డి దంపతులు, గ్రామ పురోహితుడు పురుషోత్తమశర్మ, వార్డు సభ్యులు, భక్తులు, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని రాజిపేటలో ఫిబ్రవరి 1 నుంచి 3 వరకు శ్రీ ఆంజనేయస్వామి శివపంచాయతన దేవత విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా 1న గణపతి పూజ, హోమం, 2న దేవతా మూర్తుల విగ్రహాల ఊరేగింపు, మూలమంత్రహావనం, చండీహోమం, 3న శ్రీ ఆంజనేయస్వామి శివ పంచాయతన దేవతల యంత్ర, విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు జరుగుతాయన్నారు. ఉత్సవాల కోసం అన్ని ఏర్పాట్లు చేశామని, ప్రతీరోజు అన్నదానం చేస్తామని నిర్వాహకులు వివరించారు.

సంక్షిప్త వార్తలు

◆ చిలప్‌చెడ్ తహసీల్దార్‌గా ముసాద్దీక్

చిలప్‌చెడ్(నర్సాపూర్): చిలప్‌చెడ్ మండల తహసీల్దార్‌గా ముసాద్దీక్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ముసాద్దీక్ మాట్లాడుతూ.. సీసీఎల్‌ఏ(చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్) కార్యాయలం నుంచి బదిలీపై వచ్చి చిలప్‌చెడ్‌లో బాధ్యతలు చేపట్టానన్నారు.

◆ తప్పుడు ఆరోపణలు సరికాదు

శివ్వంపేట(నర్సాపూర్): తనపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని రెడ్యా తండా సర్పంచ్ రంగీల భర్త ఆంజనేయులు అన్నారు. తండాకు చెందిన రమేశ్‌నాయక్ అకారణంగా నాపై దాడి చేసి, తన కారుని ధ్వంసం చేసేందుకు ప్రయత్నించడని ఆరోపించారు. ఈ విషయంపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఇరువురు ఫిర్యాదుల మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రవికాంత్‌రావు తెలిపారు.

◆ ఫుడ్ కమిటీలో ఎంపీటీసీ మోహన్‌రెడ్డికి చోటు

వెల్దుర్తి(తూప్రాన్): తూప్రాన్ ఆర్డీఓ శ్యాంప్రకాష్ చైర్మన్‌గా వ్యవహరించనున్న డివిజన్ ఫుడ్ కమిటీ విజిలెన్స్ విభాగంలో వెల్దుర్తి మండలానికి చెందిన ఎంపీటీసీకి చోటు లభించింది. 12 మంది సభ్యులుగా గల కమిటీలో మండలం నుంచి వెల్దుర్తి ఎంపీటీసీ–2 మోహన్‌రెడ్డిని నియమించారు. ఇందుకు సంబంధించిన నియామక పత్రాన్ని మోహన్‌రెడ్డికి తూప్రాన్ ఆర్డీఓ అందజేశారు.

◆ పరామర్శ

చేగుంట(తూప్రాన్): మండలంలోని కర్నాల్‌పల్లిలో ఇటీవల మృతి చెందిన బాధితుల కుటుంబ సభ్యులను దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు సోమవారం పరామర్శించారు. అనంతరం గ్రామంలో పలు సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూపాల్, నియోజకవర్గ కోకన్వీనర్ గోవింద్, మాజీ ఎంపీపీ పాండు, మాజీ సర్పంచ్ బాలచందర్, ఉపసర్పంచ్ భూపతి, గ్రామ నాయకులు నర్సింలు, శ్రీశైలం, వినేశ్‌గౌడ్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

◆ బీటీరోడ్డుపై వెళ్తున్న కేజ్‌వీల్ ట్రాక్టర్ సీజ్

కొల్చారం(నర్సాపూర్): మండల పరిధిలోని కోనాపూర్ బీటీరోడ్డుపై సోమవారం కేజ్‌వీల్‌తో వెళ్తున్న ట్రాక్టర్‌పై కేసు నమోదు చేసి, సీజ్ చేసినట్లు కొల్చారం ఎస్‌ఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. రంగంపేట – కోనాపూర్ బీటీరోడ్డుపై తనిఖీ చేస్తున్న క్రమంలో కేజ్‌వీల్‌తో వెళ్తున్న కోనాపూర్‌కు చెందిన ట్రాక్టర్‌ను సీజ్‌చేసి, ట్రాక్టర్ ఓనర్ శ్రీనివాస్‌పై కూడా కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్‌ఐ చెప్పారు.

◆ కేలండర్ ఆవిష్కరణ



నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని పలు గ్రామాల్లో సోమవారం పద్మశాలీ జిల్లా అధ్యక్షుడు జయరాములు ఆధ్వర్యంలో పద్మశాలీ సంఘం కేలండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో చేగుంట పద్మశాలీ మండల అధ్యక్షుడు సిద్దరాములు, అధ్యక్షుడు చెలిమెటి నాగరాజు, పట్టణ అధ్యక్షుడు ప్రకాశ్, ఉపాధ్యక్షుడు మహేశ్, ప్రధాన కార్యదర్శి తిరుపతి, నరేశ్, నరేందర్ తదితరులున్నారు.

◆ వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని నిరసన

మెదక్ కలెక్టరేట్: వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ జిల్లాలోని వడ్డెర సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దండుగుల సాయిలు మాట్లాడుతూ.. ఎన్నోసార్లు వినతులు అందజేసినా ప్రభుత్వం స్పందించి తమను ఎస్టీ జాబితాలో చేర్చడం లేదన్నారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

◆ కుష్టువ్యాధిపై అవగాహన

పెద్దశంకరంపేట(మెదక్): జాతీయ లె ప్రసీ(క ుష్టు వ్యాధి) నివారణ దినోత్సవం సందర్భంగా పెద్దశంకరంపేటలో ప్రభుత్వ ఆస్పత్రి ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి వైద్యసిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైద్యసిబ్బంది స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు లెప్రసీపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది భూమయ్య, శ్రీదేవి, రమా, ప్రిన్సిపాల్ అవనీష్‌రెడ్డి తదితరులున్నారు.

'అనుమతులు ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలి'



వినతిపత్రం అందిస్తున్న గ్రామస్తులు

మనోహరాబాద్(తూప్రాన్): అక్రమ నిర్మాణాలకు అనుమతిలిచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టరేట్‌లోని ప్రజావాణిలో కాళ్ళకల్ గ్రామస్తులు సోమవారం ఫిర్యాదు చేశారు. మండలంలోని కాళ్ళకల్ గ్రామానికి చెందిన బోల్లబోయిన రాజుయాదవ్, తుమ్మల మోహన్‌లు కాళ్ళకల్‌లో అక్రమంగా నిర్మించిన గోదాంలకు పర్మిషన్లు ఇచ్చిన వారిపై చర్యలు చేపట్టాలని ఫిర్యాదు చేశారు.

శివరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేట గ్రామశివారులోని శ్రీ సంఘమేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. మూడు రోజుల పాటు జరగనున్న ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను సోమవారం ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. సర్పంచ్ మదుసూధన్‌రెడ్డి, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, ఆలయ ధర్మకర్త నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ సిద్ధిరాములు గౌడ్, హనుమాన్ భజన మండలి భక్తులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా యాదగిరి

చేగుంట(తూప్రాన్): బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా నార్సింగి పట్టణానికి చెందిన యాదగిరి యాదవ్ నియామకపత్రం అందుకున్నట్లు చెప్పారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నట్లు తెలిపారు.

షెడ్యూలు ప్రకారం అంగన్‌వాడీ కేంద్రాలను నడపాలి



అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న

నర్సాపూర్ రూరల్: షెడ్యూలు ప్రకారం అంగన్‌వాడీ కేంద్రాలను నడపాలని ఐసీడీఎస్ పీడీ బ్రహ్మాజీ అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. సోమవారం మండలంలోని రుస్తుంపేట అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన సందర్శించారు. బాలింతలు, పౌష్టికాహారం సరిగా ఇవ్వాలని, కిచెన్ గార్డెన్ అభివృద్ధికి చేయాలని సూచించారు. సీడీపీఓ హేమ భార్గవి ఉన్నారు.

దేశ ప్రజలను ఐక్యం చేయడమే లక్ష్యం

మెదక్‌జోన్: దేశ ప్రజలను ఐక్యం చేయడమే భారత్ జోడో యాత్ర లక్ష్యమని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కొండన్ సురేందర్ గౌడ్ అన్నారు. సోమవారం మెదక్ పట్టణంలోని డీసీసీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాత్ర ఉద్దేశాన్ని ప్రజలకు చేరేలా మా కార్యాచరణ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యకుడు గూడూరి ఆంజనేయులు గౌడ్, బ్లాక్ అధ్యక్షుడు హఫీజ్ ఉద్దీన్, కౌన్సిలర్లు రాజా లింగం, అవారి శేఖర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, పట్టణ మైనార్టీ, అధ్యక్షుడు ఆహేమాద్, అశోక్ రెడ్డి, చంద్ర మౌళి, ప్రభాకర్, పరమేశ్, భరత్ ముజాంబిల్ ఇతరులు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



కల్యాణలక్ష్మి చెక్కులు అందిస్తున్న మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

నిజాంపేట(మెదక్): పేద ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని నందిగామ, నిజాంపేట, బచ్చురాజ్‌పల్లి, తిప్పన్నగుల్ల గ్రామాల్లో అర్హులైన 36 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటుకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ, నందిగామ, నిజాంపేట ప్రీతి, అనూశ, ఎంపీటీసీలు లహరి, సురేశ్, బాల్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు బాపురెడ్డి, కోఆప్షన్ గౌస్, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి



శివ్వంపేట(నర్సాపూర్): కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



మనోహరాబాద్(తూప్రాన్): కళ్ల అద్దాలు అందిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత

నర్సాపూర్: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. సోమవారం నర్సాపూర్‌లోని షాదీఖానాలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నయిమోద్దీన్, కౌన్సిలర్లు అశోక్‌గౌడ్, లలిత, సరిత, బీఆర్‌ఎస్ నాయకులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని పెద్దగొట్టిముక్ల గ్రామంలో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ హరికృష్ణ, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షురాలు లావణ్య, సర్పంచ్ చంద్రకళశ్రీశైలం, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, వైద్యురాలు సాయిసౌమ్య, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని కోనాపూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ మంజుల, ఎంపీటీసీ ఎల్లయ్య, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ మల్లేశం, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీడీఓ గణేశ్‌రెడ్డి, కార్యదర్శి నగేష్, రంగంపేట పీహెచ్‌సీ సీహెచ్‌ఓ సుదర్శన్, వెంకటేశం, మల్లారెడ్డి, బీఆర్‌ఎస్ యువజన నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని జంగరాయి గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మి, సర్పంచ్ జ్యోతి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయిసింధూ, కంటి వెలుగు వైద్యులు ఉదయ్, శ్రీనివాస్, గాయత్రి, శిరీష, ఏఎన్‌ఎం యాదమ్మ , పీఏసీఎస్ మాజీ చైర్మన్ గోపాల్‌రెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): పేటలోని బేస్తగల్లీతో పాటు మండల పరిధిలోని దానంపల్లి గ్రామాల్లో ప్రజలకు కంటి పరీక్షలను చేశారు. కార్యక్రమంలో వైద్యురాలు హర్షిత, సిబ్బంది స్వప్న, సంతోష, శ్యామల, నాగమణి, కార్యదర్శి స్వరూప, పీహెచ్‌ఓ సంపూర్ణ, వెంకటేశం తదితరులున్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): కంటివెలుగు పేదలకు వరమని జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పాలాటలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ స్వరూపతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ నవనీతరవి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ అరుంధతి, ఎంపీఓ లక్ష్మీనర్సయ్య, ఉపసర్పంచ్ యాదగిరిగౌడ్, నాయకులు రమేశ్, పాండు వైద్యులు జ్యోత్సదేవి, పద్మరేఖ, సిబ్బంది, వార్డు సభ్యులు తదితరులున్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని భస్వాపూర్ గ్రామంలో కంటి వెలుగు క్యాంప్‌ను జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లేశంగౌడ్, ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ, ఎంపీటీసీ మోహర్‌రెడ్డి, వైద్యాధికారి డా.శిరీష, కృష్ణాగౌడ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

గౌతోజీగూడలో నేడు కంటి వెలుగు

మనోహరాబాద్(తూప్రాన్): నేడు గౌతోజీగూడలో కంటి వెలుగు శిబిరాన్ని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ అరుంధతి పరిశీలించారు. వీరి వెంట ఎంపీఓ లక్ష్మీనర్సయ్య, సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ రేణుకుమార్, కార్యదర్శి నందిని తదితరులున్నారు.

మొగిపురుగు నివారణకు ముందస్తు చర్యలు



రామాయంపేట(మెదక్): జప్తిశివునూర్‌లో పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి



నర్సాపూర్‌రూరల్: సీతారాంపురంలో..

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలం జప్తిశివునూర్ గ్రామంలో సాగవుతున్న వరి పంటను సోమవారం మండల వ్యవసాయ అధికారి యాదగిరి పరిశీలించారు. వరిపంటకు మొగి పురుగు ఆశిస్తున్నందున రైతులు ముందస్తూ జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట వ్యవసాయ విస్తరణ అధికారిణి దివ్య, రైతులు ఉన్నారు.

నర్సాపూర్‌రూరల్: మండలంలోని సీతారాంపురం గ్రామంలో పంట పొలాలను నర్సాపూర్ వ్యవసాయ శాఖ ఏడీ సురేఖ పరిశీలించారు. ఇందులో సహాయ వ్యవసాయ సంచాలకులు సురేఖ, ఏవో అనిల్‌కుమార్, రైతు భిక్షపతి ఉన్నారు.

నిజాంపేట(మెదక్): మండల పరిదిలోని నందిగామ గ్రామంలో పలు రైతుల పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి సతీష్ సందర్శించారు. కార్యక్రమంలో ఏఈవో కావేరి, రైతులు దేవయ్య, దాస్, బాబా తదితరులున్నారు.

అందరూ గాంధీ అడుగుజాడల్లో నడవాలి



నర్సాపూర్: గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు

నర్సాపూర్: జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం నాయకులు నివాళులర్పించారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్తా ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఇమ్మడి శ్రీనివాస్, నోముల పాండు, మల్లేశ్, హరీశ్, చంద్రశేఖర్, వెంకటేష్, విఠల్, ప్రభాకర్, నవీన్, కృష్ణ, మాణిక్యం, ప్రసాద్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. గాంధీ సేవలను గుర్తు చేశారు. అందరూ గాంధీ అడుగుజాడల్లో నడవాలన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక గాంధీచౌక్‌లోని మహాత్ముడి విగ్రహానికి సర్పంచ్ సత్యనారాయణ, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులతో పాటు పట్టణ, మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు బి.ప్రకాషం, దాదిగారి గంగాధర్, కందుకూరి రవీందర్, సంతోష్, అనిల్, మల్లేశం, భాను, సిద్దు, శేఖర్ తదితరులున్నారు.

కరాటే పోటీల్లో రుస్తుంపేట విద్యార్థుల ప్రతిభ



మెడల్స్‌తో విద్యార్థులు

నర్సాపూర్ రూరల్: జాతీయ స్థాయి కరాటే పోటీల్లో నర్సాపూర్ మండలం రుస్తుంపేట విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మేడ్చెల్ జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీలో కటాఫ్ విభాగంలో జి. శ్రీజ, జి. హారిక, చందన మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మోడల్ సాధించారు. స్పరింగ్ విభాగంలో శ్రేయస్ మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్, కటాఫ్‌లో మూడవ స్థానంలో నిలిచాడు. నరేందర్ స్పరింగ్‌లో రెండో స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ గెలుపొందాడు. జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కరాటే మాస్టర్ అశోక్, గ్రామస్తులు అభినందించారు.